# నవ్వు, నవ్వించు ...

జోక్స్

కొంటె ప్రశ్నలు

పొడుపు కథలు





# నవ్వు, నవ్వించు...

జోక్స్

కొంటె ప్రశ్నలు – చిలిపి జవాబులు

పొడుపు కథలు

మంచి పుస్తకం

# నవ్వు నవ్వించు...

## జోక్స్, కొంటె ప్రశ్నలు – చిలిపి జవాబులు, పొడుపు కథలు

చాలామంది పిల్లలు రాసి పంపించిన ఈ జోకుల్ని కొత్తపల్లి పత్రిక (http://kottapalli.in) వారు ఏ నెలకానెల ప్రచురిస్తూ వచ్చారు. వాటన్నిటి సంకలనం, ఈ పుస్తకం.


మొదటి ముద్రణ : డిసెంబరు, 2014

ప్రతుల సంఖ్య : 1000

బొమ్మలు : 'విద్యార్థి' కృష్ణ

**వెల : రూ. 60/-**

ISBN No. 978-93-83936-12-0

ప్రచురణ, ప్రతులకు :

**మంచి పుస్తకం**

12-13-439, వీధి నెం. 1,

తార్నాక, సికింద్రాబాద్ – 500 017.

ఫోను: 94907 46614

email: info@manchipustakam.in

website: www.manchipustakam.in

ముద్రణ :

చరిత ఇంప్రెషన్స్,

అజామాబాద్, హైదరాబాద్-20.

ఫోన్: 040-2767 8411

# జోక్స్

## జ్ఞానం!

రాము: ఒరే, మనం ఇవాళ్ళ ఉపవాసం చేస్తోంది ఏ దేవుడికోసం రా?
సోము: ఇవాళ్ల మనం చేస్తున్నదాన్ని ఉపవాసం అనరురా, నిరాహార దీక్ష అంటారు!

## ఎవరు కదులుతారు?

టీచరు: రామూ నువ్వు పుస్తకాలు చదువుతావు, టీవీ చూస్తావు. మరి పుస్తకానికి, టీవీకీ తేడా ఏంటో చెప్పు, చూద్దాం?!
రాము (కొంచెం ఆలోచించి): పుస్తకం మన దగ్గరికి వస్తుంది టీచర్, మరైతే మనం టివి దగ్గరికి వెళ్తాం!

## అత్యాశ!

సుబ్బారావు: ఒరే అప్పారావూ! నీది మరీ అత్యాశరా!
అప్పారావు: ఇప్పుడేమైందిరా?!
సుబ్బారావు: టికెట్లు కొనకుండానే లాటరీ రావాలని ఆశపడుతున్నావు కదరా!!

## దోమ తెలివి!

సోము: ఎవరి చెంపమీద వాళ్ళు ఎప్పుడు కొట్టుకుంటారు టీచర్?
టీచరు: తెలీదురా, అంత తెలివి తక్కువ వాళ్ళు ఎవరూ ఉండరనుకుంటాను ఈ ప్రపంచంలో.
సోము: మరి నిన్న మీ చెంపను దోమ కుడుతున్నప్పుడు- మీ చెంపను మీరే కొట్టుకున్నారు కద టీచర్?

## అచ్చు తప్పు!



రెడ్డి: ఒరేయ్! మా హోటలుకు ఎందుకనో, ఎవరూ రావట్లేదురా!
స్నేహితుడు: కూల్‌డ్రింక్ దుకాణాల బ్యానర్లు రాసే ఆర్టిస్టుతో హోటలు బ్యానర్ రాయించొద్దంటే విన్నావా?
రెడ్డి: ఇప్పుడేమైందిరా?
స్నేహితుడు: బోర్డు మీద ఏం రాశాడో చూడు "ఇచ్చట చల్లటి కాఫీ, చల్లటి టీ లభించును!"– ఇంకెవరు వస్తారు మీ హోటలుకు?!

## అధిభౌతికం!

మిత్రుడు: మీ పిల్లవాడికి అక్షరాభ్యాసం రోజున ఏదో కొత్తగా రాయించావటనే? ఏమని?
భౌతికరావు: కోటి విద్యలు కూటి కొరకే అని రాయించా.

## చిలిపి!

టీచరు: రాజూ, ఇంద్రధనస్సులో ఎన్ని రంగులుంటాయో చెప్పు?
రాజు: ఊరుకోండి టీచర్! మీకు తెలీనట్టు, అన్నీమమ్మల్ని అడుగుతారు!!

## సామరస్యం!

టీచరు: ప్రతీ ఆదివారం గోళ్లు కత్తిరించుకోవాలని నిన్న చెప్పాను. ఎందుకో చెప్పు టింకూ?
టింకు: పిల్లలంతా ఒకరినొకరు గీరుకోకుండా ఉండాలని కదండి టీచర్!!

## ఎన్నోసారి?

వెంగళప్ప: బాబూ ఏం చదువుతున్నావు?
సాత్విక్: బీటెక్ నాలుగవ సంవత్సరం...
వెంగళప్ప: కనీసం ఈ ఏడాదైనా బాగా చదివి పాస్ అవుతావా?!

## మరేం!

పళ్ల డాక్టరు: మీ ఇంట్లో ఏం పేస్టు వాడతారు?
వెంగళప్ప భార్య: అల్లం వెల్లుల్లి పేస్టు డాక్టర్!

## తెలుగా, ఇంగ్లీషా?

ఉద్యోగి: సార్ మీరు జీతాలిచ్చేప్పుడు ఇంగ్లీషు నెలల్ని కాకుండా తెలుగు నెలల్ని అనుసరిస్తే బాగుంటుందండి!
ఆఫీసరు: అదేమి?
ఉద్యోగి: తెలుగు నెలల్లో అయితే అధికమాసాలూ అవీ వస్తుంటాయి కదండీ! ఉత్సాహంగా ఉంటుంది మాకు!

## చికెన్ కాదు, కోడి!

భార్య: ఏంటండీ, డాక్టరుగారు చికెన్ తినొద్దన్నారుకదా?
భర్త: అయ్యో! నీకు ఇంగ్లీషు అస్సలు రాదేమే? చికెన్ అంటే కోడి పిల్ల. ఇది చికెన్ కాదు – కోడి!

## స్లిప్ టెస్ట్

వెంగళప్ప: అదేంట్రా, పరీక్ష టైమింకా అవ్వనేలేదు, అప్పుడే వచ్చేశావు...
వెంగళప్ప కొడుకు: ఏమో నాన్నా! "స్లిప్ టెస్ట్" అన్నారు కదా అని నాలుగు స్లిప్‌లు తీసుకెళ్ళాను; వెనక్కు తిప్పి పంపేశారు!
వెంగళప్ప: పిచ్చోడా! "స్లిప్ టెస్ట్" అన్నారు గానీ "స్లిప్స్ టెస్ట్" అనలేదుగా?! ఒక్క స్లిప్ తీసుకెళ్ళి ఉంటే రాయనిచ్చేవాళ్ళు!

## పెద్ద బాలశిక్ష

హాస్టల్ వార్డెన్: పిల్లలూ... మీకు రేపు పెద్దబాల శిక్ష ఉంటుందిరా!
(అది వినగానే వెంగళప్ప కొడుకు హాస్టల్ నుండి ఇంటికి పారిపోయాడు–)
వెంగళప్ప: ఏంట్రా బాబూ, హాస్టల్ నుండి ఎందుకు పారిపోయి వచ్చావు?
కొడుకు: నాన్నా, రేపు హాస్టల్ లోని పెద్ద బాలలందరికీ శిక్షట... మర్నాడు మా వంతేమో అని, తెలివిగా తప్పించుకొని వచ్చేశా.
వెంగళప్ప: మా నాయనే! ఎంత తెలివిరా, నీది!

## శుభ్రత!

టీచర్: రామూ! పరీక్ష పేపర్లో జవాబులు రాయకుండా తెల్ల కాగితం ఇచ్చావెందుకు?
రాము: శుభ్రతకు పది మార్కులు వేస్తానని మీరే కద టీచర్, అన్నారు?



## End of Preview.

## Rest of the book can be read @

http://kinige.com/book/Navvu+Navvinchu

* * *